సాక్షి
ఏలూరు
శుక్రవారం । 12 । జూలై । 2024





## 100 రోజుల అవగాహన

పెనుగొండ: మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో నిలిచేందుకు 100 రోజుల అవగాహన కార్యక్రమం నిర్వహించినట్టు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయకుమారి తెలిపారు.



## ఆక్సిజన్ కాన్సంట్రేటర్ అందజేత

పాలకొల్లు అర్బన్: విదేశాల్లో స్థిరపడ్డ ఎన్నారైలు తమ్మినీడి మూర్తి, కృష్ణ కిషోర్ రూ.75 వేల విలువైన ఆక్సిజన్ కాన్సంట్రేటర్‌ను మానవత సంస్థ సభ్యులకు అందజేశారు.



## వామనావతారంలో..

ద్వారకాతిరుమల: లక్ష్మీపురంలోని సంతాన వేణుగోపాల జగన్నాథ, వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారు వామనావతారంలో దర్శనమిచ్చారు.

# ఒక్కరికే 'వందనం'..
# తల్లులకు శరగోపం

## చంద్రబాబు మార్కు మోసం !

- తల్లికి వందనం పథకం అమలులో ప్రభుత్వం పిల్లిమొగ్గలు
- ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అందరికీ ఇస్తామని హామీ
- ఇప్పుడు ఒక్కరికే పథకాన్ని వర్తింపజేసేలా అడుగులు
- ఒక్కో తల్లికి రూ.15 వేలు అంటూ మెలిక
- ఆందోళనలో తల్లిదండ్రులు



**సూపర్ సిక్స్ పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు తెస్తాం. స్కూల్‌కు వెళ్లే ప్రతి విద్యార్థికీ రూ.15 వేలు ఇస్తాం.. ఇంట్లో ఇద్దరు ఉంటే రూ.30 వేలు, ముగ్గురు ఉంటే రూ.45 వేలు ఏటా తల్లులకు ఇస్తాం.. ఇవి టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు ఏలూరులోని కొత్తపేట గాంధీనగర్ మున్సిపల్ స్కూల్ వద్ద మే 10న జరిగిన ఎన్నికల ప్రచార సభలో చెప్పిన మాటలు.**

**పిల్లలను చదివించే బాధ్యత కూటమి ప్రభుత్వం చూసుకుంటుంది. తల్లికి వందనం పేరుతో ఒక్కో విద్యార్థికి రూ.15 వేలు ఇస్తాం. ఇవి జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ ఏప్రిల్ 29న ఉంగుటూరు నియోజకవర్గం గణపవరంలో జరిగిన సభలో చెప్పిన మాటలు.**

**ఇక ఎన్నికల ప్రచారంలో భాగంగా నారా లోకేష్ మొదలు కూటమి అభ్యర్థులంతా సూపర్ సిక్స్ పథకాలు, తల్లికి వందనంపై విస్తృత ప్రచారం చేశారు. తీరా రాష్ట్రంలో అధికారం చేపట్టిన నెల రోజుల తర్వాత సీన్ కట్ చేస్తే.. పథకం ద్వారా ఒక్కో తల్లికి రూ.15 వేలు ఇస్తామంటూ షరతులు పెట్టి ఉత్తర్వులు జారీ చేసి అందరికీ షాక్ ఇచ్చారు.**

సాక్షి ప్రతినిధి, ఏలూరు: తల్లికి వందనం పేరిట ఇంట్లో ఎంత మంది పిల్లలుంటే అందరికీ ఆర్థిక సాయం చేస్తామని ఎన్నికల ప్రచారంలో కూటమి నేతలు అక్కచెల్లెమ్మలకు హామీ ఇచ్చారు. దీంతో పథకం ద్వారా అందే లబ్ధిపై జిల్లాలో 1.85 లక్షల మందికి పైగా తల్లులు ఎదురుచూస్తున్నారు. స్థానిక సచివాలయాల్లో పలుమార్లు వాకబు చేస్తున్న పరిస్థితి. ఈ నేపథ్యంలో తాజా ప్రభుత్వ ఉత్తర్వులతో ఏం జరుగుతుందో తెలియని అయోమయం అటు విద్యాశాఖ, ఇటు తల్లిదండ్రుల్లో నెలకొంది. కుటుంబంలో ఒకరికే తల్లికి వందనం వర్తిస్తుందని, అది కూడా దారిద్ర్యరేఖకు దిగువన తెల్లరేషన్ కార్డు, ఆధార్‌కార్డు తప్పనిసరిగా ఉన్నవారికి మాత్రమే పథకం అమలవుతుందని, 1వ తరగతి నుంచి ఇంటర్మీడియెట్ విద్యార్థులకు అందిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. దీంతోపాటు ఆధార్ అనుసంధానమైన బ్యాంకు అకౌంట్ నంబర్ కూడా తప్పనిసరి అని ప్రకటిస్తూ జీఓ నంబర్ 29 జారీ చేశారు.

**1.80 లక్షల మందికి పైగా..**

జిల్లా విద్యాశాఖ అధికారిక సమాచారం మేరకు ఏలూరు జిల్లాలో గత ప్రభుత్వంలో అమలు చేసి అమ్మఒడి పథకం అర్హుల సంఖ్య 1.80 లక్షలకు పైగా ఉంది. గత ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా అమ్మఒడి పథకం ద్వారా ప్రతి తల్లికి నగదు అందిస్తామని ప్రకటించి నాలుగు విద్యా సంవత్సరాలు క్రమం తప్పకుండా అందించారు. అలాగే బడి తెరిచిన రోజే విద్యాకానుక కిట్లు అందించారు.

**జిల్లాలో 1,818 పాఠశాలలు :** ఏలూరు జిల్లాలో 1,818 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. వీటిలో 1,373 ప్రాథమిక, 191 ప్రాథమికోన్నత, 254 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. అలాగే జిల్లాలో 523 ప్రైవేట్ స్కూళ్లకు గాను 121 ప్రైమరీ, 174 అప్పర్ ప్రైమరీ, 218 హైస్కూళ్లు ఉన్నాయి. ఒకటి నుంచి ఇంటర్ చదివే విద్యార్థుల సంఖ్య సుమారు 4 లక్షలకు పైగా ఉంటుంది. ఈ క్రమంలో కూటమి ప్రభుత్వం ప్రతి విద్యార్థికి రూ.15 వేలు ఇస్తామని ఎన్నికల్లో ప్రధాన ప్రచారాస్త్రంగా మలుచుకుని సూపర్ సిక్స్‌లో కీలక పథమని ప్రతి చోటా చెప్పడంతో మహిళలు గంపెడు ఆశలు పెట్టుకున్నారు. పేద, మధ్యతరగతి తల్లిదండ్రులు పథకం డబ్బులు పడతాయి, చదువులకు ఇబ్బందులు ఉండవని పిల్లలను స్కూళ్లలో చేర్పించిన పరిస్థితి. అయితే ఒకరికే అమలు చేయడం అది కూడా విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు అయినా స్పష్టమైన మార్గదర్శకాలు లేకపోవడంతో గందరగోళం నెలకొంది.

**ప్రైవేటులో ఫీజుల ఒత్తిడి**

ప్రైవేటు స్కూళ్లల్లో ఫీజుల ఒత్తిడి మొదలైంది. ప్రతి ఏటా అమ్మఒడి నగదు జూన్‌లో ఖాతాలో జమ కాగానే ఫీజులు చెల్లించే విధానాన్ని తలిదండ్రులు అలవాటు చేసుకున్నారు. ఈసారి తల్లికి వందనం వస్తుంది కదా అని ఆశగా ఎదురుచూసినా పూర్తి స్పష్టత లేని పరిస్థితి. ఈ క్రమంలో స్కూల్ మేనేజ్‌మెంట్ల నుంచి ఫీజులు మొదటి విడత చెల్లించాలని ఫోన్లు చేస్తుండటంతో పాటు మెసేజ్‌లు కూడా రావడం తల్లిదండ్రులను ఆందోళన కలిగిస్తోంది.

**గత ప్రభుత్వంలో అమ్మఒడి అమలు**

| సంవత్సరం | విద్యార్థుల | లబ్ధి సంఖ్య (రూ.కోట్లలో) |
|---|---|---|
| 2019–20 | 1,78,919 | 268.37 |
| 2020–21 | 1,76,740 | 265.11 |
| 2021–22 | 1,84,239 | 276.35 |
| 2022–23 | 1,72,956 | 259.43 |

### హామీని నెరవేర్చాలి



ఎన్నికల ముందు ఎంతమంది పిల్లలు చదువుతుంటే అందరికీ తల్లికి వందనం పేరుతో ఆర్థిక సాయం చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఈ హామీకి అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే మా పిల్లలు ఇద్దరికీ ఆర్థిక సాయం అందించి హామీని నిలబెట్టుకుంటారని ఆశిస్తున్నా.

– కె.కృష్ణకుమారి, ముదినేపల్లి

### ఆందోళనగా ఉంది



ఎన్నికల ముందు అందరు పిల్లలకు ఆర్థిక సాయం చేస్తామని చెప్పడంతో సంతోషించాం. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న మా పిల్లలిద్దరికీ లబ్ధి చేకూరుతుందని ఆశించాం. ప్రస్తుతం ఒక్కరికే ప్రభుత్వం పథకాన్ని అమలుచేస్తుందంటూ వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి.

– బి.వెంకటనరసమ్మ, ముదినేపల్లి

### అందరికీ ఇవ్వాలి



మా పిల్లలు ఇంటర్, 9వ తరగతి చదువుతున్నారు. ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు ఒక ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికీ రూ.15 వేలు ఇస్తానని అన్నారు. ఇప్పుడు ఎంతమంది పిల్లలు ఉన్నా ఇంట్లో ఒకరికే సాయం అందిస్తారనే వార్తలతో నిరాశ చెందుతున్నాం.

–ఎ.శివపార్వతి, ఆగిరిపల్లి

### తుంగలో తొక్కుతూ..



కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తల్లికి వందనం పథకంలో ప్రతి ఇంటిలో బడికి వెళ్లే పిల్లలందరికీ ఆర్థిక సాయం చేస్తామని ప్రకటించారు. చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ కూడా ఇదే చెప్పారు. ఇప్పుడు హామీని తుంగలో తొక్కేలా నిర్ణయాలు తీసుకుంటున్నట్టు తెలుస్తోంది.

– దల్లి మోహన్‌రెడ్డి, లక్కవరం, జంగారెడ్డిగూడెం మండలం

### ఆగ్రహానికి గురికాక తప్పదు



హామీ మేరకు తల్లికి వందనం పథకంలో ప్రతి విద్యార్థికీ నగదు అందించాలి. ఒక విద్యార్థికే పథకాన్ని వర్తింపజేస్తే తల్లితండ్రుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తోంది. కూటమి నేతలు బాహాటంగా చేసిన ప్రకటనలు ప్రజలందరికీ తెలుసు.

– వల్లూరి శ్రీకాంత్, మైసన్నగూడెం, జంగారెడ్డిగూడెం మండలం

### ఆనందం ఆవిరైపోయింది



మాకు ఇద్దరు అబ్బాయిలు. 6,8 తరగతులు చదువుతున్నారు. గత ఎన్నికల్లో తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంత మంది పిల్లలుంటే అందరికీ సాయం అందిస్తామని టీడీపీ నాయకులు చెప్పారు. ఇప్పుడు ఒక్కరికే ఇస్తారని జీఓ జారీ చేసినట్టు చర్చ జరుగుతోంది. దీంతో మా ఆనందం ఆవిరైపోయింది.

– మండెల దీప్తి, పాలకొల్లు

### రూ.45 వేలు వస్తుందనుకున్నా..



నాకు ముగ్గురు బిడ్డలు. ఏడాదికి రూ.45 వేలు వస్తుందనుకున్నా. ఇప్పుడు తల్లికి రూ.15 వేలు మాత్రమే అని అంటున్నారు. పాఠశాలలో కూడా ఒక్కరికే వస్తుందని చెబుతున్నారు. ప్రతి బిడ్డకూ వస్తుందని తల్లులంతా నమ్మారు. కూటమి నేతల మాట ప్రకారం అందరికీ ఇవ్వాలి.

– బి.రాజ్యలక్ష్మి, సిద్ధాంతం

### అంతా అయోమయం



ఇంట్లో చదువుకునే పిల్లలందరికీ రూ.15 వేల చొప్పున ఇస్తానన్నారు. తీరా ఎన్నికలైన తర్వాత ఒక బిడ్డకే తల్లికి వందనం ఇస్తామనడం విచారకరం. కూటమి నాయకులు చెప్పింది నిజమనుకున్నాం. నాకు ముగ్గురు పిల్లలు. ఇప్పుడు ప్రభుత్వ ప్రకటనతో అయోమయంలో పడ్డాం.

– కుంచనపల్లి స్వరూపరాణి, సిద్ధాపురం, ఆకివీడు మండలం

## న్యూస్‌రీల్

### తక్కువ ధరకు నాణ్యమైన సరుకులు



కౌంటర్‌ను ప్రారంభించి సరుకులు అందిస్తున్న మంత్రి పార్థసారథి

నూజివీడు: పేదలకు నాణ్యమైన నిత్యావసర సరుకులను తక్కువ ధరకు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు. నూజివీడు రైతుబజార్ వద్ద ఏర్పాటు చేసిన బియ్యం, కందిపప్పు అమ్మకాల కేంద్రాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. రాష్ట్రంలో 282 కౌంటర్ల ద్వారా సరఫరా చేస్తున్న బియ్యం, కందిపప్పులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆర్డీఓ వై.భవానీశంకరి, డీఎస్ఓ ఆర్ఎస్ఎస్ రాజు, మున్సిపల్ కమిషనర్ ఆర్.వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు.

### సబ్సిడీపై నిత్యావసరాలు



కేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీ మహేష్ యాదవ్, ఎమ్మెల్యే చంటి, జేసీ లావణ్యవేణి

ఏలూరు(మెట్రో): జిల్లాలోని రైతుబజార్లలో కందిపప్పు, బియ్యం సబ్సిడీపై విక్రయించేందుకు ఆరు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్‌కుమార్ తెలిపారు. గురువారం ఏలూరు పత్తేబాద్ రైతు బజార్‌లో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో కందిపప్పు, బియ్యం కౌంటర్లను ఎమ్మెల్యేలు బడేటి రాధాకృష్ణయ్య (చంటి), చింతమనేని ప్రభాకర్, జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణిలతో కలిసి ఆయన ప్రారంభించారు. బియ్యం కిలో రూ.49కు, కందిపప్పు రూ. 160కు విక్రయిస్తామని ఎంపీ తెలిపారు.

### గుర్తు తెలియని మృతదేహం లభ్యం



పాలకొల్లు సెంట్రల్: పట్టణంలోని న్యూక్లాత్ మార్కెట్ నందు గుర్తు తెలియని మృతదేహాన్ని గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. గురువారం పట్టణ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పాలకొల్లులోని న్యూ క్లాత్ మార్కెట్ ప్రాంతంలో న్యూ లిటిల్ రోజ్ మెన్స్ వేర్ అండ్ కిడ్స్ వేర్ షాపు ముందు ఓ వ్యక్తి మృతి చెంది ఉన్నట్లు స్థానికులు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి వివరాలు సేకరించి మృతదేహాన్ని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుడి ఆచూకీ తెలిసిన వారు పట్టణ ఎస్సై 94407 96668, 08814 222333 నంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు.

### విశాఖ ఉక్కును కాపాడాలి

భీమవరం: తెలుగుజాతి హక్కు.. విశాఖ ఉక్కు అమ్మకాన్ని ఆపాలని, చంద్రబాబు, పవన్‌కల్యాణ్ తమ వైఖరిని ప్రజలకు స్పష్టం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం డిమాండ్ చేశారు. మెంటేవారితోటలోని సీపీఎం జిల్లా కార్యాలయం వద్ద గురువారం నిర్వహించిన ఆందోళనలో బలరాం మాట్లాడుతూ కేంద్ర ఉక్కు మంత్రి కుమారస్వామి, సహాయ మంత్రి శ్రీనివాస వర్మ విశాఖ స్టీల్ ప్లాంట్‌ను సందర్శిస్తున్నారని, విశాఖ ఉక్కును కాపాడేందుకు వస్తున్నారా లేక అమ్మేందుకు వస్తున్నారా ప్రజలకు స్పష్టం చేయాలన్నారు. విశాఖ ఉక్కుని నష్టాల్లోకి నెట్టింది మీరు కాదా అని ప్రశ్నించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బి.వాసుదేవరావు, జిల్లా కమిటీ సభ్యుడు ఎం.వైకుంఠరావు, పట్టణ కమిటీ సభ్యుడు మల్లిపూడి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

### జనాభా నియంత్రణ తప్పనిసరి

భీమవరం(ప్రకాశం చౌక్): జనాభా నియంత్రణకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆ దిశగా వైద్యారోగ్య అధికారులు కృషి చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయభాస్కరరావు అన్నారు. గురువారం వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా పట్టణంలో ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ జనాభా పెరుగుదలతో సహజ వనరులు అంతరించి అనర్థాలు చోటుచేసుకుంటాయని, సుస్థిర అభివృద్ధి, కుటుంబ నియంత్రణ, పేదరికంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. మాతాశిశు శ్రేయస్సు కోసం సరైన సమయంలో గర్భధారణ, బిడ్డ బిడ్డకు మధ్య అంతరం ఉండేట్టు అవగాహన కల్పించాలన్నారు. డీఎంహెచ్‌ఓ డి.ఉమామహేశ్వరరావు, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి బి.సుజాత రాణి తదితరులు పాల్గొన్నారు.

## కనీస వేతనం చెల్లించాలి



ఏలూరు కలెక్టరేట్‌లో అధికారులతో సమావేశం నిర్వహిస్తున్న కలెక్టర్ వెట్రి సెల్వి

ఏలూరు(మెట్రో): జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో దినసరి వేతనం కింద పనిచేస్తున్న ఎన్ఎంఆర్ కార్మికులకు 2024–25కి సంబంధించి కలెక్టర్ కె.వెట్రి సెల్వి అధ్యక్షతన జరిగిన జిల్లా ఎన్ఎంఆర్ వేతన కమిటీ సమావేశంలో దినసరి వేతనాన్ని నిర్ణయించారు. స్థానిక కలెక్టర్ చాంబర్‌లో గురువారం కనీస వేతనాల అమలుపై అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ శాఖల్లో ఎన్ఎంఆర్ డైలీ వేతనం కింద పనిచేస్తున్న కార్మికులకు నిర్ణయించిన వేతనం కన్నా తక్కువ వేతనం చెల్లించకూడదని స్పష్టం చేశారు. నైపుణ్యం గల, పాక్షిక నైపుణం గల నైపుణ్యం లేని కార్మికులకు వేర్వేరుగా దినసరి వేతనాన్ని కమిటీలో నిర్ణయించారు. నైపుణ్యం గలవారికి రూ.675 నుంచి రూ.710 వరకు, పాక్షిక నైపుణ్యం గల వారికి రూ.605 నుంచి రూ.640 వరకు, నైపుణ్యం లేని వారికి రూ.562 నుంచి రూ.595 వరకు వేతనాలను నిర్ధారిస్తూ సమావేశం ఆమోదం తెలిపింది. ఈ వేతనాలు 2024 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి రానున్నాయి. సమావేశంలో ఉప కార్మిక కమిషనర్ పి.శ్రీనివాస్, సహాయ కార్మిక కమిషనర్ నాగేశ్వరరావు, పంచాయతీరాజ్ ఎస్ఈ కె.సురేష్, ఇరిగేషన్ డిప్యూటీ ఎస్ఈ కె.రాజు, ఆర్అండ్‌బీ వైవీ కిషోర్ పాల్గొన్నారు.

## ప్రొటోకాల్ ఉల్లంఘిస్తే ఊరుకోం



విలేకరులతో మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్యుడు పోల్నాటి బాబ్జీ

జంగారెడ్డిగూడెం రూరల్/జంగారెడ్డిగూడెం: ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులను ఆహ్వానించకుండా ప్రొటోకాల్ ఉల్లంఘనకు పాల్పడుతున్నారని, ఇలా చేయడం అధికారులకు తగదని జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి అన్నారు. జంగారెడ్డిగూడెం మండల పరిషత్ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలతో కలిసి ఆయన మాట్లాడారు. ఇటీవల జరిగిన ఆర్టీసీ బస్సు ప్రారంభోత్సవం, ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలు, జిల్లాపరిషత్, ఎన్ఆర్ఈజీఎస్ సంబంధించిన రహదారుల శంకుస్థాపన కార్యక్రమాలకు తనను, ఎంపీపీని, అలాగే ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలను ఆహ్వానించలేదన్నారు. ప్రజాధనంతోనే అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు తప్ప ఏ ఒక్కరి సొంత డబ్బులతో కాదన్నారు. ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులను ప్రభుత్వ కార్యక్రమాలకు ఆహ్వానించకుండా అవమానించడం అధికారులకు సరికాదన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ప్రజా తీర్పును తాము శిరసా వహిస్తున్నామని, అలాగే ప్రజాప్రతినిధులుగా ఉన్న తమను కూడా పరిగణనలోకి తీసుకుని కార్యక్రమాలకు ఆహ్వానించి ప్రజాసేవలో భాగస్వామ్యం చేస్తారని ఆశిస్తున్నామన్నారు. ఇదే ఒరవడి కొనసాగితే అధికారులపై కలెక్టర్‌కి ఫిర్యాదు చేస్తామని, అప్పటి మారకుంటే ఆందోళనలు కొనసాగిస్తామని బాబ్జి అన్నారు. తాము గత ప్రభుత్వంలో అన్ని పార్టీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలను కలుపుకుంటూ మండల పరిషత్ నిధులు ఇచ్చామని గుర్తు చేశారు. గ్రామాల్లో జరిగే కార్యక్రమాలకు వేరే పార్టీల ప్రజాప్రతినిధులను కూడా ఆహ్వానించాలని తాను అధికారులకు సూచించేవాడినని అన్నారు. ఇప్పటికైనా అధికారులు తమ ధోరణిని మార్చుకుని ప్రజాసేవలో ప్రజాప్రతినిధులను భాగస్వామ్యులయ్యేలా ప్రొటోకాల్ పాటించాలని జెడ్పీటీసీ సభ్యుడు బాబ్జీ కోరారు.

## పరిశ్రమల అభివృద్ధి, విస్తరణకు ప్రాధాన్యం

**మంత్రి కొలుసు పార్థసారథి**



జిల్లాస్థాయి సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పార్థసారథి. చిత్రంలో కలెక్టర్ వెట్రి సెల్వి

ఏలూరు(మెట్రో): రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు తమ ప్రభుత్వం స్నేహపూరిత వాతావరణంలో చేయూత అందిస్తుందని సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. కలెక్టరేట్‌లో గురువారం జిల్లా స్థాయి పారిశ్రామిక, పర్యావరణ, కార్మిక భద్రతలపై ఏర్పాటుచేసిన సమీక్షా సమావేశాన్ని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ పారిశ్రామికవేత్తల సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించే దిశగా సమావేశాన్ని ఏర్పాటుచేశామన్నారు. పారిశ్రామికవేత్తల సమస్యలను సీఎం చంద్రబాబు, పరిశ్రమల శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్లేలా కృషి చేస్తానన్నారు. ఏలూరు ఎంపీ మహేష్‌కుమార్ మాట్లాడుతూ పరిశ్రమలు స్థాపించే వారికి ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుందన్నారు. పారిశ్రామికవేత్తలు స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. కొల్లేరు అభయారణ్యం పరిధిని 5 నుంచి 3వ కాంటూర్‌కు తగ్గించాలని కోరుతూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని, 10 కిలోమీటర్ల పరిధిని గ్రీన్ జోన్‌గా ప్రకటించి కాలుష్యరహిత పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వాన్ని కోరామన్నారు. కలెక్టర్ కె.వెట్రి సెల్వి మాట్లాడుతూ సింగిల్ విండో విధానంలో పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేస్తామన్నారు. కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా పారిశ్రామికవేత్తలు ప్రజలకు తాగునీరు, రోడ్ల అభివృద్ధి తదితర సామాజిక సేవలకు సహకరించాలన్నారు. చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్, పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడారు. లిక్సిల్ ఇండియా సానిటరీ వేర్ కంపెనీ ప్రతినిధి లోకేష్, గోద్రెజ్ ఆగ్రో వెట్ పరిశ్రమ ప్రతినిధి చౌదరి, ఎస్ఆర్ సీడ్స్ ప్రతినిధి వెంకటరావు, రుద్రా ఇండస్ట్రీస్ గోపాలకృష్ణారెడ్డిలతో పాటు పలువురు పారిశ్రామిక వేత్తలు తమ సమస్యలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ఎమ్మెల్యేలు బడేటి చంటి, పత్సమట్ల ధర్మరాజు, డీఆర్వో డి.పుష్పమణి, ఆర్డీఓలు ఖాజావలి, అద్దయ్య, భవానీశంకరి, జిల్లా పరిశ్రమల కేంద్రం జీఎం వి.ఆదిశేషు, పొల్యూషన్ కంట్రోల్ ఈఈ వెంకటేశ్వరరావు, అధికారులు పాల్గొన్నారు.

### విద్యుదాఘాతంతో యువకుడు మృతి

ఆకివీడు: స్థానిక సమతానగర్ రోడ్డులోని రొయ్యల చెరువు వద్ద విద్యుదాఘాతంతో యాళ్ల రమేష్ అనే వ్యక్తి మృతి చెందినట్టు ఎస్సై బి.నాగబాబు తెలిపారు. వివరాలిలా ఉన్నాయి.. మండలంలోని తరటావ గ్రామానికి చెందిన రమేష్ ఆకివీడు సమతానగర్ రోడ్డులోని చెక్కా రాంబాబు చెరువు వద్ద కూలి పనికి వెళ్లి పచ్చగడ్డి కోస్తుండగా విద్యుత్ తీగను తాకడంతో షాక్‌కు గురై మృతిచెందాడు. మృతుడి భార్య ఉషారాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై చెప్పారు.

### ఇంటి తలుపులు పగలగొట్టి చోరీ

ద్వారకాతిరుమల: గుర్తు తెలియని వ్యక్తులు తాళం వేసి ఉన్న ఇంటి తలుపులను పగలగొట్టి చోరీకి పాల్పడ్డారు. ఈ ఘటన ద్వారకాతిరుమలలోని శ్రీ కుంకుళ్లమ్మ అమ్మవారి ఆలయ సమీపంలో గురువారం వెలుగు చూసింది. స్థానికుల కథనం ప్రకారం. గ్రామానికి చెందిన మొవ్వా దుర్గా పురుషోత్తమ వెంకట రమణరావు గానుగ మిల్లును నడుపుతున్నాడు. అనారోగ్యానికి గురవడంతో కుటుంబ సభ్యులు ఆయన్ను గత 20 రోజుల క్రితం గుంటూరులోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్చారు. అప్పటినుంచి వారంతా ఆస్పత్రిలోనే ఉంటున్నారు. ఈ క్రమంలో తాళాలు వేసి ఉన్న రమణరావు ఇంటిని దొరసానిపాడుకు చెందిన ఆయన సోదరుడు మొవ్వా సూర్యనారాయణ ప్రతిరోజూ పర్యవేక్షించేవారు. ఈనెల 1న పెన్షన్ తీసుకున్న తరువాత సొంత పనిమీద వేరే గ్రామానికి వెళ్లిన సూర్యనారాయణ తిరిగి బుధవారం స్వగ్రామానికి చేరుకున్నారు. ద్వారకాతిరుమలలోని రమణారావు ఇంటిని చూసేందుకు గురువారం సాయంత్రం వెళ్లగా వంటింటి తలుపు కింద భాగం పగలగొట్టి ఉండటం కనిపించింది. వెంటనే స్థానికులకు, పోలీసులకు సమాచారం అందించారు. ఆ తరువాత వారు ఇంటి లోపలకు వెళ్లిచూడగా ఇంట్లోని రెండు బెడ్‌రూమ్‌ల డోర్ హ్యాండిల్స్ విరిగి, తలుపులు తెరచుకుని ఉన్నాయి. అలాగే బీరువాలోని దుస్తులు, వస్తువులు చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. ఇదిలా ఉంటే శుక్రవారం చోరీ జరిగిన ఇంటిని క్లూస్ టీం పరిశీలించనుందని తెలిసింది.

## క్లుప్తంగా

### ఆక్వా మందుల దుకాణాలపై టాస్క్‌ఫోర్స్ తనిఖీలు



ఏలూరు రోడ్‌లోని శ్రీలక్ష్మి ఆక్వా ఫీడ్స్ అండ్ నీడ్స్ దుకాణం వద్ద తనిఖీలు చేస్తున్న సిబ్బంది

**కైకలూరు/మండవల్లి:** నిషేధిత యాంటిబయోటిక్స్ మందులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కైకలూరు మత్స్యశాఖ సహాయ సంచాలకులు షేక్ చాన్ బాషా హెచ్చరించారు. టాస్క్‌ఫోర్సు సిబ్బందితో కలసి ఏలూరు, గుడివాడ రోడ్ల వెంబడి నాలుగు ఆక్వా దుకాణాల్లో గురువారం తనిఖీలు నిర్వహించారు. అనంతరం మత్స్యశాఖ ఏడీ చాన్ బాషా మాట్లాడుతూ నాలుగు దుకాణాల్లో కేంద్రం నిషేధించిన 22 రకాల యాంటిబయోటిక్స్ లేవన్నారు. ఆక్వా మందుల దుకాణాల్లో వెటర్నరీ, పౌల్ట్రీ మందులు విక్రయించరాదన్నారు. అందరూ లైసెన్సులు తప్పక పొందాలని సూచించారు. దాడుల్లో డ్రగ్ ఇన్‌స్పెక్టర్ జీవని, ఎంపెడా టెక్నికల్ ఆఫీసర్ అమర్‌నాథ్, మత్స్యశాఖ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, రెవెన్యూ, పోలీసు, వీఎఫ్‌ఏలు పాల్గొన్నారు.

### అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి

**కొయ్యలగూడెం:** అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి చెందినట్లు ఎస్సై జీజే విష్ణువర్ధన్ గురువారం పేర్కొన్నారు. కొయ్యలగూడెంకు చెందిన వుందుర్తి తనూజ (25), అదే గ్రామానికి చెందిన అనిల్‌కు 12 సంవత్సరాల క్రితం వివాహమైంది. వీరికి ఇద్దరు సంతానం. స్థానిక దళితవాడలోని ఓ అద్దె ఇంట్లో వీరు నివాసం ఉంటున్నారు. గురువారం తెల్లవారుజామున ఆమె మంచంపై మరణించి ఉండడంతో తండ్రి కొట్రా బాబూరావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇంటి అద్దె విషయంలో ఈనెల 10వ తేదీన దంపతులిద్దరి మధ్య ఘర్షణ జరిగిందని, తన కుమార్తె తనూజను అల్లుడు అనిల్ హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించాడని బాబూరావు ఫిర్యాదులో పేర్కొన్నారు. తన భార్య ఉరివేసుకుందని, తాడు విప్పి కిందకు తానే దింపినట్లు అల్లుడు అనిల్ చెబుతున్నది అవాస్తవం అని బాబూరావు చెబుతున్నాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# పాఠశాలల్లో నూరు శాతం ఎన్‌రోల్‌మెంట్ ఉండాలి

- ఐటీడీఏ పీఓ సూర్యతేజ
- పాలకుంట ఆశ్రమ పాఠశాల ఆకస్మిక తనిఖీ



పాలకుంట వసతిగృహంలో వంటలను పరిశీలిస్తున్న పీఓ సూర్యతేజ

**బుట్టాయగూడెం :** పాఠశాలలో నూటికి నూరు శాతం ఎన్‌రోల్‌మెంట్ ఉండేలా చూడడంతోపాటు విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా కృషి చేయాలని ఐటీడీఏ పీఓ ఎం.సూర్యతేజ అన్నారు. మండలంలోని పాలకుంట గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల(బాలికల)ను పీఓ గురువారం సాయంత్రం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్‌ను పరిశీలించారు. వసతిగృహంలోని వంట గదిని కూడా పరిశీలించారు. పాఠశాలకు సరఫరా చేసిన కూరగాయలు, సరుకులను కూడా ఆయన పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. విద్యార్థుల కెరీర్ డెవలప్‌మెంట్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అలాగే పూర్తిస్థాయిలో పాఠశాలలో ఎన్‌రోల్‌మెంట్ ఉండేలా చూడాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యాలపట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. నైట్ స్టడీ అవర్స్ తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. 10వ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఇటీవల విడుదలైన సప్లిమెంటరీ పరీక్షల్లో 94 శాతం ఉత్తీర్ణత వచ్చిందని, కచ్చితమైన ప్రణాళికతో ముందుకు సాగడం వల్లే అది సాధ్యమైందని అన్నారు. ముందునుంచే విద్యార్థులకు ఆయా సబ్జెక్టుల్లో విద్యాబోధన చేసి ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా తగు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో డీడీ పీవీఎస్ నాయుడు, ఇన్‌చార్జి హెచ్ఎం బేబి, ఉపాధ్యాయులు బుచ్చమ్మ, సునీత, రామలక్ష్మి, కొమరం అర్జున్‌రావు, పీడీ చల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మెప్మా ఉద్యోగులపై కక్ష సాధింపు చర్యలు ఆపాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ శ్యామలరాణి

ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ శ్యామలరాణి

**ఏలూరు (టూటౌన్):** మెప్మా ఉద్యోగులపై కక్ష సాధింపు చర్యలు, అక్రమ తొలగింపులు వెంటనే ఆపాలని ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ.శ్యామలరాణి డిమాండ్ చేశారు. స్థానిక పవరుపేటలోని ఐద్వా కార్యాలయం నందు సంఘం ఏలూరు నగర కమిటీ సమావేశం జి.శారద అధ్యక్షతన గురువారం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్యామల రాణి మాట్లాడుతూ కొత్త ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఏలూరులో, ఎన్నికల్లో తమకు అనుకూలంగా పనిచేయలేదని మెప్మా ఆర్పీలను తొలగిస్తున్నారని విమర్శించారు. ఒక్క ఏలూరులోనే 15 మంది వర్క్‌కు సంబంధించిన ఆన్‌లైన్ లాగిన్ ఆపారని అన్నారు. ప్రభుత్వాలు అనేవి ప్రతి ఐదేళ్లకు మారుతూ ఉంటాయని అన్నారు. ఉద్యోగులు ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే ఆ ప్రభుత్వం చెప్పిన పనులు చేయాల్సి ఉంటుందని గుర్తు చేశారు. అటువంటిది గత ప్రతిపక్షం, ప్రస్తుత ప్రభుత్వం తమకు అనుకూలంగా లేరని ఆర్పీలను వేధించడం, తొలగించడం హేయమైన చర్య అన్నారు. మెప్మా పీఓ డైరెక్షన్‌లో మెప్మా సిబ్బంది ఆర్పీలను వేధింపులకు గురిచేస్తూ లాగిన్‌లు ఆపారని అన్నారు. ఎన్నికల్లో తమకు అనుకూలంగా చేయలేదని అధికారంలోకి రాగానే ఈ విధంగా చిరు ఉద్యోగులైన మెప్మా ఆర్పీలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం సిగ్గుచేటన్నారు. తక్షణమే ఇటువంటి చర్యలు విరమించుకోవాలని లేని పక్షంలో ఆర్పీలకు మద్దతుగా ఐద్వా పోరాటం చేస్తుందన్నారు. ఈ సమావేశంలో నాయకులు చింతాడ వెంకటలక్ష్మి, సీహెచ్ రాజ్యలక్ష్మి, ఎస్‌కే సైదాని, ఎం.శారద, భవాని, కె.నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే విధానాలు కావాలి

ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణయ్య డిమాండ్



శిక్షణ తరగతుల్లో మాట్లాడుతున్న కృష్ణయ్య

**ద్వారకాతిరుమల:** రైతుల వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే విధానాలు కావాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి.కృష్ణయ్య అన్నారు. మండలంలోని ఎం.నాగులపల్లిలో కూరగాయల ఉత్పత్తిదారుల కంపెనీ భవనంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా స్థాయి రెండో రోజు శిక్షణ తరగతులు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కట్టా భాస్కర రావు అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కృష్ణయ్య మాట్లాడుతూ ఇతర దేశాలతో పోల్చితే భారతదేశంలో వ్యవసాయానికి సబ్సిడీలు బాగా తక్కువ ఇస్తున్నారని అన్నారు. నూటికి 60 శాతం మంది ఆధారపడిన వ్యవసాయ రంగాన్ని పాలకులు చిన్న చూపు చూస్తున్నారని ధ్వజమెత్తారు. కనీస మద్దతు ధరలు రాక ఏటా 2.5 లక్షల కోట్ల రూపాయలను రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. వ్యవసాయ పంపుసెట్లకు మీటర్ల ఏర్పాటును ఆపాలని కోరారు. అలాగే ఎక్కడైనా మీటర్లు బిగిస్తే రైతులు ఐక్యంగా ప్రతిఘటించాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పెట్టుబడి సాయంతో సంబంధం లేకుండా, అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం రూ.20 వేలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందించాలని కోరారు. కౌలు రైతులకు కూడా ఆ సాయాన్ని అందించాలని డిమాండ్ చేశారు. ఆయిల్ పామ్ టన్నుకు రూ. 18 వేలు మద్దతు ధర ప్రకటించాలని కోరారు. సమావేశంలో వ్యవసాయ శాఖ రిటైర్డ్ జాయింట్ డైరెక్టర్ జి.ప్రసాదరావు, రైతు సంఘం తూర్పుగోదావరి జిల్లా కన్వీనర్ గారపాటి వెంకట సుబ్బారావు, కూరగాయల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు నందమూరి త్రినాధ సుబ్బారావు, రైతు సంఘం మండల అధ్యక్షుడు బోయపాటి సత్యనారాయణ తదితరులున్నారు.

# వర్జీనియా పొగాకు ఉత్తమ రైతుగా సయ్యద్ బాజీ



దేవరపల్లిలో ఎంపీల చేతులమీదుగా ఉత్తమ రైతు అవార్డు అందుకున్న సయ్యద్ బాజీ



జంగారెడ్డిగూడెం పొగాకు వేలం కేంద్రంలో గద్దే బాబూ రాజేంద్రప్రసాద్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**బుట్టాయగూడెం:** పొగాకు సాగులో నాణ్యమైన, అధిక దిగుబడి సాధించినందుకుగాను సీటీఆర్ఐ 2023–24 సంవత్సరానికి బుట్టాయగూడెం మండలం అచ్చియ్యపాలెంకు చెందిన పొగాకు రైతు సయ్యద్ బాజీని ఉత్తమ రైతు అవార్డుకు ఎంపిక చేసింది. ఈమేరకు బుధవారం దేవరపల్లి వర్జీనియా పొగాకు వేలం కేంద్రంలో బాజీకి సత్కారం నిర్వహించారు. ఎంపీలు డి.పురందరేశ్వరి, పుట్టా మహేష్ కుమార్ యాదవ్, ఐటీసీ కంపెనీ ప్రతినిధి వెంకటరామిరెడ్డి సమక్షంలో ఆయన సన్మానం అందుకున్నారు. ఉత్తమ యాజమాన్య పద్ధతులలో పురుగుమందు అవశేషాలు లేకుండా పంటను ఉత్పత్తి చేయడంలో బాజీ చూపిన కృషికి పురస్కారం లభించిందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా బాజీ మాట్లాడుతూ కొయ్యలగూడెం వర్జీనియా పొగాకు వేలం కేంద్రం పరిధి నుంచి తనను ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు చెప్పారు. వర్జీనియా పొగాకు ఉత్తమ రైతు పురస్కారం అందుకోవటం తనపై మరింత బాధ్యత పెంచింది అని, మెట్ట ప్రాంతంలో వర్జీనియా పొగాకు సాగు అభివృద్ధికి మరింత కృషి చేస్తాను అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సయ్యద్ బాజీని మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అభినందించారు. అదేవిధంగా వర్జీనియా పొగాకు రైతు సంఘం అధ్యక్షుడు కాకర్లనంది, అసోసియేషన్ నాయకులు బాజీకి శుభాకాంక్షలు తెలిపారు.

**పొగాకు రైతు రాజేంద్రప్రసాద్‌కు సత్కారం**

**జంగారెడ్డిగూడెం:** టొబాకో ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా (టీఐఐ) ఆధ్వర్యంలో నిర్వహించిన 24వ టీఐఐ పొగాకు రైతుల అవార్డుల కార్యక్రమంలో వర్జీనియా రైతు గద్దే బాబూ రాజేంద్రప్రసాద్ ఉత్తమ రైతుగా టీఐఐ రికగ్నిషన్ అవార్డును అందుకున్నారు. బుధవారం దేవరపల్లిలో జరిగిన కార్యక్రమంలో రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, ఏలూరు ఎంపీ పుట్టా మహేష్‌యాదవ్, ఎమ్మెల్యేలు చిర్రి బాలరాజు, మద్దిపాటి వెంకటరాజు చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును అందుకున్నారు. ఈ నేపథ్యంలో గురువారం జంగారెడ్డిగూడెం 1వ వేలం కేంద్రంలో గద్దే బాబు రాజేంద్రప్రసాద్‌ను వర్జీనియా రైతు సంఘాల నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించినందుకు గాను తాను ఈ అవార్డుకు ఎంపికైనట్లు చెప్పారు. రాజేంద్రప్రసాద్‌ను సత్కరించిన వారిలో ఆక్షన్ సూపరింటెండెంట్ శ్రీహరి, పరిమి రాంబాబు, అల్లూరి రామకృష్ణ, గద్దే సోమేశ్వరరావు, అల్లూరి సోమేశ్వరరావు, రైతు నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## పీడీఎస్ రైస్ పట్టివేత

**భీమడోలు:** జాతీయ రహదారి కురెళ్లగూడెం వద్ద బుధవారం రాత్రి అక్రమంగా తరలిస్తున్న ప్రజా పంపిణీ బియ్యాన్ని పౌర సరఫరాల శాఖ అధికారులు పట్టుకున్నారు. రూ.1,42,800 విలువ చేసే 3,570 కేజీల బియ్యాన్ని ఆటోలో అక్రమంగా తణుకు తరలిస్తుండగా మార్గమధ్యమైన కురెళ్లగూడెం వద్ద రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని స్వాధీనం చేసుకున్నారు. తూర్పుగోదావరి జిల్లా ఉండ్రాజవరంకు చెందిన కె.మణికంఠ తన ఆటోలో ద్వారకాతిరుమల, భీమడోలు మండలాల్లోని పీడీఎస్ రైస్‌ను సేకరించి తణుకులోని ఫౌల్ట్రీ ఫామ్స్‌కు కొంతకాలంగా విక్రయిస్తున్నాడు. ఇదే క్రమంలో సేకరించిన బియ్యాన్ని తన ఆటోలో గోపాలపురం, అంబర్‌పేట నుంచి కురెళ్లగూడెం మీదుగా తణుకుకు తరలిస్తుండగా పౌరసరఫరాల శాఖ డెప్యూటీ తహసీల్దార్ ఏ.మాధవరావు ఆధ్వర్యంలో సిబ్బంది తనిఖీ చేసి పట్టుకున్నారు. మణికంఠపై 6ఏ, 7(1) కేసులు నమోదు చేశారు. ఆటోను స్వాధీనం చేసుకుని పోలీసులకు అప్పగించారు. ఈ తనిఖీల్లో వీఆర్వో సాల్మన్‌రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## రైలు నుంచి జారిపడి వ్యక్తి మృతి



**ఏలూరు టౌన్:** ఏలూరు రైల్వేస్టేషన్ పరిధిలోని తేలప్రోలు రైల్వేగేటు సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి రైలు నుంచి జారిపడి మృతి చెందాడు. ఏలూరు రైల్వే ఎస్సై డీ నర్సింహరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గురువారం తేలప్రోలు రైల్వేగేటు సమీపంలో సుమారు 25–30 ఏళ్ల వయస్సు కలిగిన గుర్తు తెలియని వ్యక్తి రైలు నుంచి జారి పడి మృతి చెందాడు. మృతుని ఎత్తు సుమారు 5.6 అడుగులు, కోలముఖం, నలుపు జుట్టు, మాసిన గడ్డంతో ఉన్నాడు. మృతుడు నీలంరంగు పొట్టి చేతుల టీషర్ట్, నీలం రంగు జీన్స్ ప్యాంట్ ధరించి ఉన్నాడు. మృతదేహం ఏలూరు జీజీహెచ్ మార్చురీలో భద్రపరిచారు. వివరాలకు 95020 97672కు సంప్రదించాలని ఆయన తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# లారీ ఢీకొని వ్యక్తి దుర్మరణం

మరో వ్యక్తికి తీవ్ర గాయాలు





పెద్ద అవుటపల్లి వద్ద జరిగిన ప్రమాదం, మృతుడు శ్యామ్‌కుమార్ (ఫైల్)

**ఉంగుటూరు (కృష్ణా జిల్లా):** లారీ డ్రైవర్ అతివేగానికి ఓ వ్యక్తి దుర్మరణం చెందగా మరో వ్యక్తి తీవ్రగాయలతో మృత్యువుతో పోరాడుతుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఏలూరు జిల్లా చింతలపూడి మండలం యర్రగుంటపల్లి గ్రామానికి చెందిన గాలంకి వెంకన్న, నాగమణి భార్యభర్తలు. వీరికి ముగ్గురు ఆడపిల్లలు, ఒక అబ్బాయి సంతానం. విజయవాడలో ఉంటున్న వివాహిత రెండో కుమార్తెను చూసేందుకు కుమారుడు శ్యామ్‌కుమార్ (28)తో కలిసి నాగమణి ద్విచక్రవాహనంపై గురువారం ఉదయం బయలుదేరారు. కృష్ణాజిల్లా ఉంగుటూరు మండలం పెద్ద అవుటపల్లి ఫ్లైఓవర్ వద్దకు వెళ్లేసరికి వెనుకనుంచి లారీ వారిని ఢీకొట్టింది. ఈ ఘటనలో శ్యామ్‌కుమార్ అక్కడికక్కడే మృతి చెందగా తల్లి నాగమణికి తీవ్రగాయాలయ్యాయి. గాయపడిన ఆమెను అంబులెన్స్‌లో విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆత్కూరు ఎస్సై ఎ.పైడిబాబు సంఘటనా స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గన్నవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా శ్యామ్‌కుమార్ (28) పోలీస్ కానిస్టేబుల్ పరీక్షలకు సన్నద్ధమవుతున్నాడు.

## చికిత్స పొందుతూ కారు డ్రైవర్ మృతి

**ద్వారకాతిరుమల:** మండలంలోని మారంపల్లి పంచాయతీ లక్ష్మీనగర్‌లో ఈనెల 8న రోడ్డుపక్కన ఆగి ఉన్న కంటైనర్‌ను కారు ఢీకొట్టిన ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందిన విషయం తెలిసిందే. ఆ ప్రమాదంలో తీవ్ర గాయాలపాలై, ఏలూరు ఆశ్రం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కొవ్వూరు మండలం వాడపల్లికి చెందిన కారు డ్రైవర్ దివి దుర్గావంశీ మంగళవారం సాయంత్రం మృతి చెందాడు. పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం బుధవారం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందించినట్టు ఎస్సై జి.సతీష్ తెలిపారు.

**సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
सेन्ट्रल बैंक ऑफ इंडिया
బెంజ్ సర్కిల్ బ్రాంచి, విజయవాడ-520010 : విజయవాడ రీజియన్
ఫోన్: 0866-2472608, E-Mail: bmvija1567@centralbank.co.in

అనుబంధం : IV-A [నిబంధన 8(6) అంశాలు చూడండి]

**స్థిరాస్తులు అమ్మకం కొరకు అమ్మకం కమ్ ఇ-వేలం ప్రకటన**

స్థిరాస్తుల అమ్మకానికి 2002 నాటి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు లోని నిబంధన 8(6) అంశాలతో చదవుకొనేలా 2002 నాటి సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం క్రింద ఇవ్వబడిన ఇ-వేలం అమ్మకం ప్రకటన.
సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్)కు తనఖా / ఛార్జ్‌గా వుంచిన దిగువ పేర్కొన్న స్థిరాస్తులను సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి భౌతికంగా స్వాధీనం చేసుకున్నారు. దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు మరియు హామీదారులు / తనఖాదారుల నుండి సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్‌కి చెల్లించవలసిన దిగువ పేర్కొన్న మొత్తాన్ని రికవరీ కోసం సదరు ఆస్తిని "ఎక్కడ ఉన్నది అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అది" మరియు "ఉన్నది ఉన్నట్లుగా" పద్ధతిపై ఆన్‌లైన్ వెబ్ పోర్టల్ https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp నందు విక్రయించబడునని రుణగ్రహీత/లు, హామీదారు/లు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది. ఈ దిగువ టేబుల్‌లో రిజర్వ్‌ధర & బయానా మరియు ఇతర వివరాలు పేర్కొనబడినవి. విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క వెబ్‌సైట్ లో www.centralbankofindia.co.in అందించిన లింక్‌ను చూడండి.

| అకౌంట్ పేరు / రుణగ్రహీత / హామీదారు / తనఖాదారు యొక్క చిరునామా | తనఖాపుంచిన ఆస్తి యొక్క వివరములు | SARFAESI నోటీసుల వివరాలు | ఇ-వేలం వివరాలు |
|---|---|---|---|
| **రుణగ్రహీత:** 1) శ్రీ వీరంకి వెంకటేశ్వరరావు, తండ్రి: శ్రీ గోపాలస్వామి, డి.నెం.1-103, రావిచెర్ల గ్రామము, నూజివీడు మండలం, ఏలూరు జిల్లా-521201. 2) శ్రీమతి వీరంకి కొండమ్మ, భర్త: శ్రీ వీరంకి వెంకటేశ్వరరావు, డి.నెం.1-103, రావిచెర్ల గ్రామము, నూజివీడు మండలం, ఏలూరు జిల్లా-521201. **హామీదారు:** శ్రీ వీరంకి రాజగోపాల్, తండ్రి: శ్రీ వీరంకి వెంకటేశ్వరరావు, డి.నెం.1-103, రావిచెర్ల గ్రామము, నూజివీడు మండలం, ఏలూరు జిల్లా-521201. | ఆస్తి-1: బ్యాంకుకు న్యాయసమ్మతముగా తనఖాపుంచిన రిజిష్టర్డ్ విక్రయ దస్తావేజు నెం. 2594/1995 & 4325/2001 ప్రకారము శ్రీ వీరంకి వెంకటేశ్వర రావు, తండ్రి: శ్రీ గోపాలస్వామి పేరునగల ఆస్తి. ఏలూరు జిల్లా, నూజివీడు మండలం, రావిచర్ల గ్రామము, ఆర్.యస్.నెం. 224/1 నందు యం 4.30¹/₂ సెం విస్తీర్ణము గల స్థలము మరియు అందులోని పౌల్ట్రీ షెడ్‌కు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు: ఉత్తరం: డొంక; దక్షిణం: జె.రోసారావు మరియు ఇతరుల యొక్క మిగిలిన స్థలము; తూర్పు: జె.రోసారావు మరియు ఇతరుల యొక్క మిగిలిన స్థలము; పడమరం: బొబ్బావరపు జయరాజు యొక్క స్థలము.<br>ఆస్తి-2: బ్యాంకుకు న్యాయసమ్మతముగా తనఖాపుంచిన రిజిష్టర్డ్ విక్రయ దస్తావేజు నెం.3441/1984 ప్రకారము శ్రీ వీరంకి వెంకటేశ్వరరావు, తండ్రి: శ్రీ గోపాలస్వామి పేరునగల ఆస్తి. ఏలూరు జిల్లా, నూజివీడు మండలం, రావిచర్ల గ్రామము, ఆర్.యస్.నెం.221/7, డోర్ నెం. 1-103 నందు 1306.8 చ.గ (యం 0.27 సెంట్లు) విస్తీర్ణముగల రెసిడెన్షియల్ ఇల్లు మరియు అందులోని ఆర్‌సీసీ భవనమునకు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు: ఉత్తరం: డి.నాగేశ్వరరావు యొక్క స్థలము; దక్షిణం: రెసోజు లవకుమార్ యొక్క స్థలము; తూర్పు: బోడిగుట్ట; పడమరం: రోడ్డు. | 13(2) డిమాండ్ నోటీసు జారీచేసిన తేది: 03-04-2023<br>ఆస్తి నెం.1 కొరకు రూ.1,21,60,971/- & ఆస్తి నెం.2 కొరకు రూ.35,27,269/- మరియు తదుపరి వడ్డీ<br>13(4) స్వాధీనం నోటీసు జారీచేసిన తేది: 16-06-2023 | ఆస్తి నెం.1: రిజర్వ్‌ధర: రూ.1,55,68,000/- బయానా: రూ.15,56,800/- బిడ్ పెంపుదల అమౌంట్: రూ.1,00,000/-<br>ఆస్తి నెం.2: రిజర్వ్‌ధర: రూ.72,30,000/- బయానా: రూ.7,23,000/- బిడ్ పెంపుదల అమౌంట్: రూ.50,000/- |

**వేలం తేది మరియు సమయం: 29.07.2024, మ॥ 1.00 గం॥ నుండి**
**ఆస్తుల అన్ని ఐటమ్స్‌కు బయానా సమర్పించుటకు చివరి తేది: 26.07.2024, సా॥ 05.00 గం॥ల వరకు**
**ఉద్దేశించిన బిడ్డర్లు ఆస్తులను తనిఖీ చేసుకొనుటకు తేది: 21.07.2024 ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)/ రూల్ 9(1) క్రింద దీనిని నోటీసుగా కూడా పరిగణించబడుతుంది. పైన తెలిపిన రుణంకు సంబంధించి పైన పేర్కొన్న తేదీలో ఇ-వేలం విక్రయం నిర్వహించబడునని రుణగ్రహీతలు / హామీదారులకు తెలియజేయడమైనది. బ్యాంక్ ఆమోదించిన సర్వీస్ ప్రొవైడర్: https://mstcecommers.com/auctionhome/ibapi/index.jsp ద్వారా వేలం నిర్వహించబడుతుంది. మరిన్ని వివరాలు, నిబంధనలు మరియు షరతుల కోసం, ఆసక్తిగల బిడ్డర్లు మా బ్యాంక్ వెబ్‌సైట్: www.centralbankofindia.co.inలో సందర్శించవచ్చు మరియు ఇ-ఆక్షన్ పోర్టల్ https://mstcecommers.com/auctionhome/ibapi/index.jsp లో పాల్గొని బిడ్స్ సమర్పించవచ్చు. లాగిన్ ఐడి & పాస్‌వర్డ్ రూపొందించడం, డేటాను అప్లోడ్ చేయడం, బిడ్ ను సమర్పించడం, ఇ-బిడ్డింగ్ ప్రాసెస్ పై శిక్షణ ఇవ్వడంలో సహాయం అవసరమయ్యే ఆసక్తిగల బిడ్డరుదారు https://mstcecommerce.com/auctionhome/ibapi/index.jspని తదుపరి వివరములకు దయచేసి సెంట్రల్ హెల్ప్‌డెస్క్ నెంబర్: 033-22901004 లేదా సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అధీకృత అధికారి, మొబైల్: 6304906602 నందు సంప్రదించగలరు. నియమాలు & షరతులు ఖచ్చితంగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ రూల్స్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క నిబంధనల ప్రకారం ఉండాలి. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)/ రూల్ 9(1) క్రింద చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం ప్రకటన.

తేది : 09.07.2024, ప్రదేశము : విజయవాడ — సం/- అధీకృత అధికారి, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

**సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
सेन्ट्रल बैंक ऑफ इंडिया
బెంజ్ సర్కిల్ బ్రాంచి, విజయవాడ-520010 : విజయవాడ రీజియన్
ఫోన్: 0866-2472608, E-Mail: bmvija1567@centralbank.co.in

అనుబంధం : IV-A [నిబంధన 8(6) అంశాలు చూడండి]

**స్థిరాస్తులు అమ్మకం కొరకు అమ్మకం కమ్ ఇ-వేలం ప్రకటన**

స్థిరాస్తుల అమ్మకానికి 2002 నాటి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు లోని నిబంధన 8(6) అంశాలతో చదవుకొనేలా 2002 నాటి సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం క్రింద ఇవ్వబడిన ఇ-వేలం అమ్మకం ప్రకటన.
సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్)కు తనఖా / ఛార్జ్‌గా వుంచిన దిగువ పేర్కొన్న స్థిరాస్తులను సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి భౌతికంగా స్వాధీనం చేసుకున్నారు. దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు మరియు హామీదారులు / తనఖాదారుల నుండి సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్‌కి చెల్లించవలసిన దిగువ పేర్కొన్న మొత్తాన్ని రికవరీ కోసం సదరు ఆస్తిని "ఎక్కడ ఉన్నది అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అది" మరియు "ఉన్నది ఉన్నట్లుగా" పద్ధతిపై ఆన్‌లైన్ వెబ్ పోర్టల్ https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp నందు విక్రయించబడునని రుణగ్రహీత/లు, హామీదారు/లు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది. ఈ దిగువ టేబుల్‌లో రిజర్వ్‌ధర & బయానా మరియు ఇతర వివరాలు పేర్కొనబడినవి. విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క వెబ్‌సైట్ లో www.centralbankofindia.co.in అందించిన లింక్‌ను చూడండి.

**రుణగ్రహీతలు:** 1) మెసర్స్ జెనర్జీ పౌల్ట్రీ ఫామ్స్ (పార్టనర్/ గ్యారంటార్: శ్రీ కనకమేడల జెనర్జీ), తండ్రి: శ్రీ కనకమేడల కృష్ణ కిషోర్, ఆర్.ఎస్ నెం.99/2, ముసునూరు గ్రామం & మండలం, నూజివీడు సమీపాన, కృష్ణా జిల్లా-522201, 2) మెసర్స్ జెనర్జీ పౌల్ట్రీ ఫామ్స్ (పార్టనర్/ గ్యారంటార్: శ్రీ కనకమేడల జెనర్జీ), తండ్రి: శ్రీ కనకమేడల కృష్ణ కిషోర్, డి.నెం.5-89, ఆర్.ఎస్ నెం.538/2, అన్నవరం గ్రామం, నూజివీడు మండలం, కృష్ణా జిల్లా-521201, 3) శ్రీ కనకమేడల జెనర్జీ (పార్టనర్/ గ్యారంటార్: మెసర్స్ జెనర్జీ పౌల్ట్రీ ఫామ్స్), తండ్రి: శ్రీ కనకమేడల కృష్ణ కిషోర్, నెం. 1-88, మెయిన్ బజార్, పెనమకూరు, కృష్ణా జిల్లా-521165, 4) మెసర్స్ జెనర్జీ పౌల్ట్రీ ఫామ్స్ (పార్టనర్/ గ్యారంటార్: శ్రీమతి కొరిటాల ప్రతిభా భారతి), భర్త: శ్రీ కొరిటాల వెంకట సందీప్, ఆర్.ఎస్ నెం.99/2, ముసునూరు గ్రామం & మండలం, నూజివీడు సమీపాన, కృష్ణా జిల్లా-522201, 5) మెసర్స్ జెనర్జీ పౌల్ట్రీ ఫామ్స్ (పార్టనర్/ గ్యారంటార్: శ్రీమతి కొరిటాల ప్రతిభా భారతి), భర్త: శ్రీ కొరిటాల వెంకట సందీప్, డి.నెం.5-89, ఆర్.ఎస్ నెం.538/2, అన్నవరం గ్రామం, నూజివీడు మండలం, కృష్ణా జిల్లా-521201, 6) శ్రీమతి కొరిటాల ప్రతిభా భారతి (పార్టనర్/ గ్యారంటార్: మెసర్స్ జెనర్జీ పౌల్ట్రీ ఫామ్స్), భర్త: శ్రీ కొరిటాల వెంకట సందీప్, నెం. 1-18, ముక్కొల్లుపాడు గ్రామం, నూజివీడు మండలం, కృష్ణా జిల్లా-521201.
**హామీదారులు:** 1) శ్రీ కనకమేడల కృష్ణ కిషోర్ (గ్యారంటర్), తండ్రి: శ్రీ కనకమేడల వెంకటేశ్వరరావు, నెం.1-40, పెనమకూరు గ్రామం, తోట్లవల్లూరు మండలం, కృష్ణా జిల్లా-521165, 2) శ్రీ కనకమేడల లీలా కృష్ణ (గ్యారంటర్), తండ్రి: శ్రీ కృష్ణ కిషోర్, నెం.1-40, పెనమకూరు గ్రామం, తోట్లవల్లూరు మండలం, కృష్ణా జిల్లా-521165, 3) శ్రీ కనకమేడల ప్రేమ్ కుమార్ (గ్యారంటర్), తండ్రి: కనకమేడల వెంకటేశ్వరరావు, కొత్తూరు పౌల్ట్రీ ఫామ్స్, ముక్కొల్లుపాడు గ్రామం, నూజివీడు మండలం, కృష్ణా జిల్లా-521201, 4) శ్రీ కొరిటాల వెంకట సందీప్ (గ్యారంటర్) తండ్రి: శ్రీ కొరిటాల శంకరరావు, కొత్తూరు పౌల్ట్రీ ఫామ్స్, ముక్కొల్లుపాడు గ్రామం, నూజివీడు మండలం, కృష్ణా జిల్లా-521201, 5) శ్రీ సూరపనేని హనుమంతరావు (గ్యారంటర్), తండ్రి: శ్రీ వెంకట రామారావు, గరికపర్రు గ్రామం, తోట్లవల్లూరు మండలం, కృష్ణా జిల్లా-521165.

తనఖాపుంచిన ఆస్తి వివరములు

**మొత్తం విస్తీర్ణం: ఎక. 11.60 సెంట్లు.**

i) శ్రీ కనకమేడల లీలా కృష్ణ, తండ్రి: శ్రీ క్రిష్ణ కిషోర్ పేరున కలిగి వుండి, రిజిష్టర్డ్ సేల్ డీడ్ నెం. 3738/2000 ప్రకారం, కృష్ణా జిల్లా, నూజివీడు మండలం, అన్నవరం గ్రామం వద్ద గల, ఆర్ఎస్ నెం.538/2లో ఎక. 1.02 సెంట్లు విస్తీర్ణం, డి.నెం.5-89 కలిగిన భూమి మరియు పౌల్ట్రీ షెడ్ యావత్తు, బ్యాంకుకు EM క్రింద వుంది, సరిహద్దులు: ఉత్తరం: శ్రీ కనకమేడల జెనర్జీ ఆస్తి, దక్షిణం: పొలిమేర డొంక, తూర్పు: ఈ భూమి మరియు శ్రీ డి. రఘు బాబు మధ్యలోని 21' ఉమ్మడి దారి, పడమర: కె.లీల కృష్ణ ఆస్తి.
ii) శ్రీ కనకమేడల లీలా కృష్ణ, తండ్రి: శ్రీ క్రిష్ణ కిషోర్ పేరున కలిగి వుండి, రిజిష్టర్డ్ సేల్ డీడ్ నెం. 3738/2000 ప్రకారం, కృష్ణా జిల్లా, నూజివీడు మండలం, అన్నవరం గ్రామం వద్ద గల, ఆర్ఎస్ నెం.538/2లో ఎక. 0.56 సెంట్లు విస్తీర్ణం, డి.నెం.5-89 కలిగిన భూమి మరియు పౌల్ట్రీ షెడ్ యావత్తు, బ్యాంకుకు EM క్రింద వుంది, సరిహద్దులు: ఉత్తరం: డొంక, దక్షిణం: పొలిమేర డొంక, తూర్పు: కె. లీలా క్రిష్ణ ఆస్తి, పడమర: డొంక.
iii) శ్రీ కనకమేడల లీలా కృష్ణ, తండ్రి: శ్రీ క్రిష్ణ కిషోర్ పేరున కలిగి వుండి, రిజిష్టర్డ్ సేల్ డీడ్ నెం. 3738/2000 ప్రకారం, కృష్ణా జిల్లా, నూజివీడు మండలం, అన్నవరం గ్రామం వద్ద గల, ఆర్ఎస్ నెం.538/2లో ఎక. 2.11 సెంట్లు విస్తీర్ణం, డి. నెం.5-89 కలిగిన భూమి మరియు పౌల్ట్రీ షెడ్ యావత్తు, బ్యాంకుకు EM క్రింద వుంది, సరిహద్దులు: ఉత్తరం: కొంత విస్తీర్ణానికి వై. చిన్నయ్య ఆస్తి మరియు కొంత విస్తీర్ణానికి డొంక, దక్షిణం: కె.ప్రతిభ భారతి ఆస్తి, తూర్పు: కె. కృష్ణయ్య ఆస్తి, పడమర: డొంక.
iv) శ్రీ కనకమేడల జెనర్జీ, తండ్రి: శ్రీ క్రిష్ణ కిషోర్ పేరున కలిగి వుండి, రిజిష్టర్డ్ సేల్ డీడ్ నెం. 3739/2000 ప్రకారం, కృష్ణా జిల్లా, నూజివీడు మండలం, అన్నవరం గ్రామం వద్ద గల, ఆర్ఎస్ నెం. 538/2లో ఎక. 2.90 సెంట్లు విస్తీర్ణం, డి. నెం. 5-89 కలిగిన భూమి మరియు పౌల్ట్రీ షెడ్ యావత్తు, బ్యాంకుకు EM క్రింద వుంది, సరిహద్దులు: ఉత్తరం: కె.ప్రతిభ భారతి ఆస్తి, దక్షిణం: కె.లీల కృష్ణ ఆస్తి మరియు ఉమ్మడి దారి, తూర్పు: ఈ భూమి మరియు శ్రీ డి.రఘు బాబు మధ్యలోని 21' ఉమ్మడి దారి, పడమర: కె.లీల కృష్ణ ఆస్తి.
v) శ్రీమతి కె.ప్రతిభ భారతి భర్త: శ్రీ వెంకట సందీప్ పేరున కలిగి వుండి, రిజిష్టర్డ్ సేల్ డీడ్ నెం. 3740/2000 ప్రకారం, కృష్ణా జిల్లా, నూజివీడు మండలం, అన్నవరం గ్రామం వద్ద గల, ఆర్ఎస్ నెం.538/2లో ఎక. 5.01 సెంట్లు విస్తీర్ణం, డి. నెం. 5-89 కలిగిన భూమి మరియు పౌల్ట్రీ షెడ్ యావత్తు, బ్యాంకుకు EM క్రింద వుంది, సరిహద్దులు: ఉత్తరం: కొంత విస్తీర్ణం కె.లీలా క్రిష్ణ ఆస్తి మరియు కొంత విస్తీర్ణం కె.కృష్ణయ్య ఆస్తి, దక్షిణం: కొంత విస్తీర్ణం కె.జెనర్జీ ఆస్తి, కొంత విస్తీర్ణం 21 ఉమ్మడి దారి, తూర్పు: డి. రఘు బాబు భూమి, పడమర: కె. లీల కృష్ణ ఆస్తి.

**రిజర్వ్‌ధర: రూ.5,21,24,000/-; బయానా: రూ.52,12,500/-; బిడ్ పెంపుదల అమౌంట్: రూ.1,00,000/-**

SARFAESI నోటీసుల వివరాలు: 13(2) డిమాండ్ నోటీసు జారీచేసిన తేది: 30.06.2022
బకాయిసొమ్ము: రూ.9,61,73,947/- మరియు తదుపరి వడ్డీ. 13(4) స్వాధీనం నోటీసు జారీచేసిన తేది: 17.08.2022

**వేలం తేది మరియు సమయం: 29.07.2024, మ॥ 1.00 గం॥ నుండి**
**ఆస్తుల అన్ని ఐటమ్స్‌కు బయానా సమర్పించుటకు చివరి తేది: 26.07.2024, సా॥ 05.00 గం॥ల వరకు**
**ఉద్దేశించిన బిడ్డర్లు ఆస్తులను తనిఖీ చేసుకొనుటకు తేది: 21.07.2024 ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)/ రూల్ 9(1) క్రింద దీనిని నోటీసుగా కూడా పరిగణించబడుతుంది. పైన తెలిపిన రుణంకు సంబంధించి పైన పేర్కొన్న తేదీలో ఇ-వేలం విక్రయం నిర్వహించబడునని రుణగ్రహీతలు / హామీదారులకు తెలియజేయడమైనది. బ్యాంక్ ఆమోదించిన సర్వీస్ ప్రొవైడర్: https://mstcecommers.com/auctionhome/ibapi/index.jsp ద్వారా వేలం నిర్వహించబడుతుంది. మరిన్ని వివరాలు, నిబంధనలు మరియు షరతుల కోసం, ఆసక్తిగల బిడ్డర్లు మా బ్యాంక్ వెబ్‌సైట్: www.centralbankofindia.co.inలో సందర్శించవచ్చు మరియు ఇ-ఆక్షన్ పోర్టల్ https://mstcecommers.com/auctionhome/ibapi/index.jsp లో పాల్గొని బిడ్స్ సమర్పించవచ్చు. లాగిన్ ఐడి & పాస్‌వర్డ్ రూపొందించడం, డేటాను అప్లోడ్ చేయడం, బిడ్ ను సమర్పించడం, ఇ-బిడ్డింగ్ ప్రాసెస్ పై శిక్షణ ఇవ్వడంలో సహాయం అవసరమయ్యే ఆసక్తిగల బిడ్డరుదారు https://mstcecommerce.com/auctionhome/ibapi/index.jspని తదుపరి వివరములకు దయచేసి సెంట్రల్ హెల్ప్‌డెస్క్ నెంబర్: 033-22901004 లేదా సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అధీకృత అధికారి, మొబైల్: 6304906602 నందు సంప్రదించగలరు. నియమాలు & షరతులు ఖచ్చితంగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ రూల్స్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క నిబంధనల ప్రకారం ఉండాలి. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)/ రూల్ 9(1) క్రింద చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం ప్రకటన.

తేది: 09.07.2024, ప్రదేశము: విజయవాడ — సం/- అధీకృత అధికారి, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

**FORM NO.14 [See Regulation 33(2)]**
**OFFICE OF THE RECOVERY OFFICER-II**
**DEBTS RECOVERY TRIBUNAL**
**(Department of Financial Services, Ministry of Finance, Government of India)**
31-31-21, Narayana Bhavanam, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530 020.

**DEMAND NOTICE**

(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)

**R.P. No.858 of 2018 in OA No.89 of 2016**

IDBI Bank Ltd, Danvaipeta Branch, Rajahmundry, East Godavari District
Versus
Sri Kovvuri Muni Vara Prasad Reddy & Others

To:
(CDR 1) **Sri Kovvuri Muni Vara Prasad Reddy,** S/o. K. Manikyala Reddy, D.No.2-133/2, Pallapu Veedhi, Rayalam Village, Bhimavaram, West Godavari District.
(CDR 2) **Sri Goluguri Srirama Reddy,** S/o. G. Satyanarayana Reddy, D.No.26-8-28-S1, Shiridi Sai Apartments, Bulusumudi, Ward No.33, Bhimavaram, West Godavari District.
(CDR 3) **Sri Guttula Lenin,** S/o. Rama Krishna, D.No.24-181/2, Bothuvari Palem, Attili Mandal, West Godavari District.
(CDR 4) **Sri Vintha Pratap Reddy,** S/o. Sai Satyanarayana Reddy, D.No.22-16-7, R.H. Road, Ward No.9, Bhimavaram, West Godavari District.
(CDR 5) **Sri Pulagam Eswar Reddy,** S/o. Venkata Satyanarayana Reddy, D.No.1-113/1, Devapudi Village, Mudinepalli Mandal, Krishna District.
(CDR 6) **Sri Kovvuri Anjaneya Reddy,** S/o. Bhaskar Reddy, D.No.1-139, Aravalli Village, Attili Mandal, West Godavari District.
(CDR 7) **Sri Anisetty Mavullu,** S/o. Satyam, R/at 14-6, Yanamaduru Village, Bhimavaram, West Godavari District.
(CDR 8) **Sri Shaik Mohabub Subhani,** S/o. Kutubuddin, D.No.2-93, Pedalanka, Mulalanka Village, Kalidindi Mandal, Krishna District.
(CDR 9) **Sri Goluguri Rama Krishna Reddy,** S/o.Satyanarayana Reddy, F-8, Shiridi Sai Apartments, Bhimavaram, West Godavari District.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam in **OA/89/2016** an amount of **Rs.1,47,31,384/-** (Rupees One Crore Forty Seven Lakhs Thirty One Thousand Three Hundred Eighty Four Only) along with pendentelite and future interest **@12.75%** p.a. with yearly rests w.e.f. **01-02-2016** till realization and costs has become due against you (Jointly and severally/Fully/Limited).

You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.

You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.

You are hereby ordered to appear before the undersigned on **08/08/2024 at 10:30 a.m.** for further proceedings.

In addition to the sum aforesaid you will be liable to pay, .......

a) Such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings.

b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount due.

**(Given under my hand and the seal of the Tribunal, on this date : 28/12/2023)**

**(B.N.S.V.S.K.Bangarraju)**
**RECOVERY OFFICER**